




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
అక్టోబరు 13, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## ఎస్సారెస్పీ స్టేజ్-2కు ఆర్డీఆర్ పేరు

### నల్లగొండ జిల్లాకు గోదావరి జలాలు తెచ్చిన ఘనత ఆయనదే

### రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కుటుంబానికి అండగా గాంధీ కుటుంబం

### ఆర్డీఆర్ సంతాప సభలో సీఎం రేవంత్‌రెడ్డి



తుంగతుర్తి, తిరుమలగిరి: 'ఫ్లోరోసిస్ పీడిత ప్రాంతమైన నల్లగొండ జిల్లాకు గోదావరి జలాలు తెచ్చిన ఘనత రాంరెడ్డి దామోద్‌రెడ్డిది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసి ఎస్సారెస్పీ స్టేజ్-2 సాధించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని ఒప్పించి ఎస్సారెస్పీ స్టేజ్-2 కాలువకు నీళ్లు తెచ్చారు. అందుకే ఎస్సారెస్పీ స్టేజ్-2 కాలువకు 'ఆర్డీఆర్ ఎస్సారెస్పీ-2 కాలువ'గా నామకరణం చేసున్నాం. దీనికి సంబంధించి 24 గంటల్లో జీవో విడుదల చేస్తాం'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాంరెడ్డి దామోదర్‌రెడ్డి లేని లోటు తీర్చలేదని, ఎస్సారెస్పీ-2కు ఆర్డీఆర్ పేరు పెట్టడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో ఆదివారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సంతాప సభలో రేవంత్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి



## ప్రధాని మోదీకి
## ట్రంప్ ఆహ్వానం!

ఢిల్లీ: ఇజ్రాయెల్, గాజా శాంతి ఒప్పందం నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈజిప్టు వేదికగా సోమవారం జరగబోయే గాజా శాంతి ఒప్పందానికి హాజరు కావాల్సిందిగా భారత ప్రధాని నరేంద్ర మోదీని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానించారు. ఈ మేరకు జాతీయ మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. వివరాల ప్రకారం.. ఈజిప్ట్ వేదికగా రేపు ఇజ్రాయెల్ , గాజా మధ్య శాంతి ఒప్పందం జరుగబోతుంది. ఈ శాంతి ఒప్పందంలో ప్రధాని మోదీ హాజరు కావాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆకాంక్షించారు. ఈ మేరకు

## మహాఘట్‌బంధన్ సంయుక్త మేనిఫెస్టో

### నేడు ఢిల్లీలో కాంగ్రెస్, ఆర్జేడీ కీలక భేటీ



న్యూఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి అధికార ఎన్‌డీఏ కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు ఖరారైన నేపథ్యంలో విపక్ష 'మహాఘట్‌బంధన్' కూటమి పార్టీలు వడివడిగా



### 42 % బీసీ రిజర్వేషన్ల సాధన కోసం జేఏసీ ఏర్పాటు

## చైర్మన్ గా ఆర్.కృష్ణయ్య

తెలంగాణలో బీసీల ఐక్య గళం

42% రిజర్వేషన్ల కోసం జేఏసీ ఏర్పాటు

ఈ నెల 18న రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపు

### బీఎస్ఎఫ్

### తొలి మహిళాపైలట్ ఇంజనీర్‌గా

## భావనా చౌదరి

### భావనా చౌదరి సహా అయిదుగురికి ఫ్లయింగ్ బ్యాడ్జ్‌లు






## బీఎస్ఎఫ్ తొలి మహిళాపైలట్ ఇంజనీర్‌గా

## భావనా చౌదరి

### భావనా చౌదరి సహా అయిదుగురికి ఫ్లయింగ్ బ్యాడ్జ్‌లు


## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. నేటి నుంచే నామినేషన్లు

- షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయం వద్ద 144 సెక్షన్ విధింపు
- నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు నలుగురికే లోపలికి అనుమతి
- బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు.. బీజేపీపై ఉత్కంఠ
- 18 చెక్‌పోస్టులతో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు



# కాంగ్రెస్‌కు ఓటేస్తే బుల్డోజర్లు వస్తాయి



ప్రశ్నించారు. ఈ ఉప ఎన్నిక ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో షేక్‌పేట్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు చెర్క మహేశ్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**పేదల ఇళ్లపై బుల్డోజర్ల దాడి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లోని పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడుపుతున్నారని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కోర్టు ఉత్తర్వులు, చట్టబద్ధమైన పత్రాలు ఉన్నప్పటికీ, వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా గరీబుల నివాసాలను కూల్చివేస్తున్నారని ధ్వజమెత్తారు. "కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి జరగదు, బుల్డోజర్లు మాత్రమే వస్తాయి. ప్రజలు ఈ విషయాన్ని స్పష్టంగా గ్రహించాలి" అని ఆయన హెచ్చరించారు. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పెట్టలేదని, ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు. అభివృద్ధిని గాలికి వదిలేసి, రాష్ట్రాన్ని రూ. 2.80 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు.

**హామీలన్నీ మోసమే...!**

ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. నెలకు రూ. 4 వేల పెన్షన్ వంటి హామీలు అమలు కావాలంటే, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించడమే మార్గమని అన్నారు. "ఈ ఎన్నికలో అధికార పార్టీ ఓడిపోతేనే వారికి భయం పుట్టి హామీలను అమలు చేస్తారు. ఒకవేళ పొరపాటున గెలిపిస్తే, మనం ఎన్ని మోసాలు చేసినా ప్రజలు ఏమీ చేయలేరనే ధీమాతో ఉంటారు" అని వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్లు, అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ పదవి, ముస్లింలకు ఖబరస్థాన్ స్థలం వంటి విషయాల్లోనూ కాంగ్రెస్ మోసపూరితంగా వ్యవహరించిందని దుయ్యబట్టారు. "ప్రజలను తెలిసి తెలిసి మోసం చేయడమే రేవంత్ రెడ్డి నైజం. గతంలో 'మోసం చేసే వాళ్లనే ప్రజలు నమ్ముతారు' అని ఆయనే స్వయంగా చెప్పారు" అని కేటీఆర్ గుర్తుచేశారు.

**బీజేపీపైనా విమర్శలు**

ఈ సందర్భంగా బీజేపీపైనా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి ఏమాత్రం పనికిరాని పార్టీ అని, కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేయడం అంటే ఆ ఓటును మోరీలో వేసినట్లేనని ఆయన ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓటుకు రూ. 10,000 పంచి గెలవాలని చూస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ నగరం తిరిగి అభివృద్ధి పథంలో పయనించాలంటే కేసీఆర్ నాయకత్వం మళ్లీ రావాలని, అందుకు జూబ్లీహిల్స్ నుంచే నాంది పలకాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. రెండేళ్లుగా కేసీఆర్‌ను తిట్టడం మినహా రేవంత్ రెడ్డి ప్రజలకు చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు.

# బీఎస్ఎఫ్ తొలి మహిళాఫ్లైట్ ఇంజనీర్‌గా భావనా చౌదరి

**భావనా చౌదరి సహా అయిదుగురికి ఫ్లయింగ్ బ్యాడ్జ్‌లు**

న్యూఢిల్లీ: సరిహద్దు భద్రతా దళం వైమానిక విభాగం 50 ఏళ్లకు పైగా చరిత్రలో.. తొలి మహిళా ఫ్లైట్ ఇంజనీర్‌ను నియమించింది. ఈమె సంస్థలోనే తొలి అంతర్గత శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న ఘనత సాధించడం విశేషం. ఇన్‌స్పెక్టర్ భావనా చౌదరి సహా అయిదుగురు పురుష సబార్డినేట్ అధికారులకు.. బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ దల్జీత్ సింగ్ చౌధరి ఇటీవల ఫ్లయింగ్ బ్యాడ్జ్‌లను అందజేశారు. సరిహద్దు దళం 1969 నుండి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఏవియేషన్ యూనిట్‌ను నిర్వహణ బాధ్యతను నిర్వర్తిస్తోంది. ఇది అన్ని పారా మిలిటరీ దళాలు, ఎన్ఎస్‌జీ, ఎన్‌డీఆర్ఎఫ్ వంటి ప్రత్యేక దళాల కార్యాచరణ అవసరాలను తీరుస్తుంది. బీఎస్ఎఫ్ వైమానిక విభాగంలోని శిక్షకులు ఐదుగురు సబార్డినేట్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. వీరు ఇటీవలే రెండు నెలల సుదీర్ఘ శిక్షణను పూర్తి చేశారు.

**130 గంటల తర్ఫీదు**

ఆగస్టులో ప్రారంభమైన ఈ రెండు నెలల అంతర్గత శిక్షణలో ఐదుగురు సిబ్బందికి 130 గంటల పాటు నైపుణ్యం అందించారు. శిక్షణ సమయంలో, పంజాబ్‌తో పాటు ఇతర రాష్ట్రాలలో ఇటీవల సంభవించిన వరదల్లో సహాయక చర్యల్లో పాల్గొనడం ద్వారా.. వీరు బీఎస్ఎఫ్ వైమానిక విభాగంలోని వివిధ విమానాలపై అనుభవం పొందారు.

**ఫ్లైట్ ఇంజనీర్లకు తీవ్ర కొరత**

'బీఎస్ఎఫ్ వైమానిక విభాగం దాని ఎంఐ%-%17 హెలికాప్టర్ల ఫ్లీట్‌లో ఫ్లైట్ ఇంజనీర్ల తీవ్ర కొరతను ఎదుర్కొంటోంది. భారత వైమానిక దళం మొదటి బ్యాచ్‌లోని ముగ్గురు సబార్డినేట్ అధికారులకు శిక్షణ ఇచ్చింది, అయితే వివిధ పరిమితుల కారణంగా ఐదుగురు సిబ్బందితో కూడిన రెండో బ్యాచ్ అక్కడ శిక్షణ స్లాట్‌ను పొందలేకపోయింది'.. అని ఒక అధికారి తెలిపారు. దీంతో బీఎస్ఎఫ్, తన వైమానిక విభాగంలో ఫ్లైట్ ఇంజనీర్ల కోసం అంతర్గత శిక్షణ నిర్వహించడానికి అనుమతి ఇవ్వాలని



ఎంహెచ్‌ఏను అభ్యర్థించింది. ఇన్‌స్పెక్టర్ చౌదరితో సహా ఐదుగురు సిబ్బంది ఇటీవల తమ శిక్షణను పూర్తి చేశారని ఆ అధికారి తెలిపారు. ఇన్‌స్పెక్టర్ చౌదరి, బీఎస్ఎఫ్ వైమానిక విభాగంలో మొదటి మహిళా ఫ్లైట్ ఇంజనీర్ అని ఆయన స్పష్టం చేశారు. ఈ యూనిట్ ఎంఐ17 1వి, ఎంఐ 17 వి5, చీతా, ఏఎల్‌హెచ్ ధ్రువ్ వంటి హెలికాప్టర్‌లతో పాటు, వీఐపీ విధుల కోసం ఫిక్స్‌డ్ వింగ్ ఎంబ్రేయర్ జెట్‌ను కూడా నిర్వహిస్తుంది. సుమారు 3 లక్షల మంది సిబ్బంది ఉన్న బీఎస్ఎఫ్ 1965 డిసెంబర్‌లో ఏర్పాటైంది. అంతర్గత భద్రతలో వివిధ విధులను నిర్వర్తించడంతో పాటు, ఇది ప్రధానంగా భారత్-పాకిస్తాన్, భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల పరిరక్షణ బాధ్యతలను నిర్వర్తించడంలో కీలకపాత్ర పోషిస్తోంది.

# అడ్లూరి నన్ను టార్గెట్ చేస్తున్నారు : మంత్రి వివేక్

## ఆయనకు టికెట్ ఇప్పించిందే వెంకటస్వామి

## మాలల ఐక్యవేదికలో కార్మిక మంత్రి వివేక్ వ్యాఖ్య

నిజామాబాద్ : తాను మాల జాతికి చెందిన వాడినని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తనను విమర్శిస్తున్నారని కార్మిక శాఖ మంత్రి వివేక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మాలల ఐక్యవేదిక ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ తరపున జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా తనకు మంచి పేరు వస్తుందని అడ్లూరి లక్ష్మణ్‌కు కుళ్లు అని వ్యాఖ్యానించారు. అక్కడ మొదట కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉండేదని, కానీ తాను ఇన్‌ఛార్జి అయ్యాక ఇప్పుడు సానుకూలంగా మారిందన్నారు. కాకా వెంకటస్వామి జయంతి కార్యక్రమం కార్డులో అడ్లూరి లక్ష్మణ్ పేరు లేదని విమర్శిస్తున్నారని, మంత్రి శ్రీధర్ బాబు తండ్రి జయంతి కార్యక్రమం కార్డులో కూడా ఎవరి పేరు వేయలేదని, కానీ మంత్రి శ్రీధర్ బాబును ఎందుకు విమర్శించడం లేదన్నారు. తననే ఎందుకు విమర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్లూరి వ్యాఖ్యలపై వివేక్ మండిపడ్డారు. లక్ష్మణ్‌కు మొదట కాంగ్రెస్ టికెట్ ఇప్పించిందే కాకా వెంకటస్వామి అని, ఈ విషయం మరిచిపోతున్నారని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తనపై చేసిన వ్యాఖ్యలు నేపథ్యంలో అడ్లూరి తనను లక్షంగా చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. తనకు మంత్రి పదవిపై ఆశ లేదని, మాలల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని అన్నారు. రోస్టల్ విధానం వల్ల మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కొందరు మాల జాతిని కించపరిచే విధంగా కుట్రలు పన్నుతున్నారని, వాటిని తిప్పికొట్టాలంటే ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. మాలల రిజర్వేషన్ పెరిగేలా కృషిచేస్తాని అన్నారు. మాలలు ఐక్యంగా నిలబడి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడాలని అన్నారు. తన తండ్రి జయంతి వేడుకలు జిల్లాలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పిన విధంగా బోధించు, సమీకరించు, పోరాడు అనే సూక్తి ప్రకారం ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సమావేశంలో పాల్గొన్న వర్దన్నపేట ఎంఎల్ఎ నాగరాజు అన్నారు. తాను జిల్లాలో సిపిగా పనిచేసే సమయంలో అందరూ సహకరించారని గుర్తు చేశారు. కాగా, రాజకీయాల్లో కుల వివక్ష కొనసాగుతోందని, దీనిపై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా గ్రూప్ 1, 2 ర్యాంకులు సాధించిన అభ్యర్థులను సన్మానించారు.

# వ్యవసాయం తర్వాత రియల్ ఎస్టేటే..

'15వ నారెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో'లో ఆయన ఆదివారం పాల్గొని ప్రసంగించారు. 'హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ - మల్కాజ్ గిరి జిల్లాల పరిధిలో 2024 సెప్టెంబర్ లో రూ.2820 కోట్ల విలువైన 4903 ఇళ్ల రిజిస్ట్రేషన్ జరిగింది. ఈ ఏడాది సెప్టెంబర్ లో రూ.4804 కోట్ల విలువైన 6612 ఇళ్ల రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. ఇది 35 శాతం అధికం. విలువలో వార్షిక వృద్ధి 70 శాతంగా నమోదయ్యింది. ఇవి కేవలం గణాంకాలు కాదు... రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుదేలయ్యిందంటూ మాపై దుష్ప్రచారం చేస్తున్న వారికి ధీటైన సమాధానాలు' అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. 'ఈ సెప్టెంబర్ లో రూ.కోటిపైన విలువైన ఆస్తుల రిజిస్ట్రేషన్లలో 151 శాతం పెరుగుదల ఉంది. మొత్తం విక్రయాల్లో విలువ పరంగా వీటి వాటానే 53 శాతం' అని చెప్పారు. 'భారత్ లో వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది రియల్ ఎస్టేట్ రంగంలోనే ఉపాధి పొందుతున్నారు. అయితే... అభివృద్ధి చెందిన దేశాల జీడీపీలో స్థిరాస్తి రంగ వాటా సగటున 10 శాతం 15 శాతం కాగా... చైనాలో అత్యధికంగా 23 శాతం నుంచి 25 శాతం వరకుంది. మన దేశంలో ఇది 6 శాతం నుంచి 8 శాతమే. ఇది మరింత పెరగాల్సిన అవసరముంది' అని అభిప్రాయపడ్డారు. 'ఎలివేటెడ్ కారిడార్లు, మెట్రో ఫేజ్ %-% 2, భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ సుందరీకరణ, రీజినల్ రింగ్ రోడ్డు తదితర ప్రతిష్మాత్మక ప్రాజెక్టులతో తెలంగాణ రూపురేఖలు మారిపోనున్నాయి. డిసెంబర్ నాటికి 'ఫ్యూచర్ సిటీ'లో జోనలైజేషన్ ప్రక్రియను పట్టలెక్కించాలనే పట్టుదలతో ఉన్నాం. అక్కడే 200 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్న ఏఐ సిటీకి రెండు, మూడు నెలల్లోనే భూమి పూజ చేయబోతున్నాం' అని వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న రియల్ ఎస్టేట్ రంగానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నారెడ్కో తెలంగాణ ప్రతినిధులు విజయసాయి మేక, కాళీ ప్రసాద్ దామెర, డా.లయన్ కిరణ్, కె.శ్రీధర్ రెడ్డి, ఆర్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం జేఏసీ ఏర్పాటు... చైర్మన్ గా ఆర్.కృష్ణయ్య

తెలంగాణలో వెనుకబడిన తరగతుల (బీసీ) హక్కుల సాధన ఉద్యమం కొత్త రూపు సంతరించుకుంది. రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లను సాధించడమే ఏకైక లక్ష్యంగా బీసీ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి 'తెలంగాణ బీసీ జేఏసీ' (జాయింట్ యాక్షన్ కమిటీ)ని ఏర్పాటు చేశాయి. ఈ ఐక్య కార్యాచరణ కమిటీకి చైర్మన్‌గా సీనియర్ నేత ఆర్. కృష్ణయ్య, వైస్ చైర్మన్‌గా వీజీ నారగోని ఏకగ్రీవంగా నియమితులయ్యారు. వీరితో పాటు మరో ఆరుగురు కీలక సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, బీసీల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయనున్నట్లు ప్రకటించారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపై కోర్టు ఏ కారణంతో స్టే ఇచ్చిందో స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రకటన వెలువడ్డాక స్టే ఇవ్వడం సరికాదని అభిప్రాయపడ్డారు. బీసీలకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా ఈ నెల 18న రాష్ట్రవ్యాప్త బంద్‌కు ఆయన పిలుపునిచ్చారు. "గత 76 ఏళ్లుగా బీసీలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. ఇప్పుడు దానికి అవమానం కూడా తోడైంది. మా హక్కుల కోసం చట్టసభల్లో బిల్లు ప్రవేశపెట్టే వరకు ఈ ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదు" అని ఆర్. కృష్ణయ్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యమం బలంగా జరిగితే కేంద్ర ప్రభుత్వంపై కూడా ఒత్తిడి పెరుగుతుందని ఆయన అన్నారు. బీసీ సమాజం ఐక్యంగా నిలబడి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కారు బైక్ ఢీ, ఒకరు మృతి

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, అక్టోబర్ 12 : కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామ శివారులో కారును బైక్ ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందాడు. గుమ్లాపూర్ గ్రామానికి చెందిన ఇల్లెందుల శ్రీనివాస్ తన ద్విచక్ర వాహనంపై కోరుట్లకు వస్తుండగా అదే క్రమంలో జగిత్యాల వైపు వెళ్తున్న కారును ద్విచక్ర వాహనం వేగంగా ఢీకొట్టడంతో ఇల్లెందుల శ్రీనివాస్ కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అలాగే కారులో ప్రయాణిస్తున్న వ్యక్తికి గాయాలు కాగా స్థానిక ఆసుపత్రికి తరలించారు.




## తెలంగాణ బంజర సంఘం ఆధ్వర్యంలో తార్నాకలో సర్వసభ్య సమావేశం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 12....తెలంగాణా వంజరి సంఘం ఆధ్వర్యములో ఆదివారం సర్వసభ్య సమావేశము నిర్వహించారు. అన్ని జిల్లాలనుండి కులస్థులు హాజరైయినారు సంఘం అభివృద్ధి చేసిన కార్యక్రమాలు సంఘము అకౌంట్స్ వివరణ చేసి ఇకముందు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలో కులస్తుల నుండి సూచనలు తీసుకున్నారు. అధ్యక్షులు కాలేరు నరేందర్, ప్రధానకార్యదర్శి కాందారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేందర్, సాల్వేరు ముత్తయ్య, కాలేరు సురేందర్, కాలేరు విశ్వనాధామం, విజయ్ కుమార్, బానుక ఆంజనేయులు, రాజు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ స్టేజ్-2కు ఆర్డీఆర్ పేరు

రేవంత్‌రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులతో కలిసి హాజరయ్యారు.

**గోదావరి జలాల కోసం పోరాటం**

దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా కరీంనగర్, వరంగల్ ప్రాంతాలకు నీళ్లు ఇచ్చారని, నల్లగొండ జిల్లాకు గోదావరి జలాలు తేవడానికి దామోదర్‌రెడ్డి ఎనలేని పోరాటం చేశారని రేవంత్‌రెడ్డి చెప్పారు. అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ రాజశేఖరరెడ్డిని తీసుకొచ్చి రక్తతర్పణం చేశారని గుర్తుచేశారు. ఐదుసార్లు శాసన సభ్యుడిగా, రెండుసార్లు మంత్రిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, జెండా మోసిన కార్యకర్తలకు అండగా నిలిచారని కొనియాడారు. ఖమ్మం జిల్లాలో రాంరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్లగొండ జిల్లాలో రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జోడెద్దులాగా పార్టీని తమ భుజాలపై మోసినట్లు పేర్కొన్నారు. గాంధీ కుటుంబం దామోదర్‌రెడ్డి కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్‌లో దామోదర్‌రెడ్డి కుటుంబానికి రాజకీయంగా అవకాశాలు కల్పించి కాపాడుకుంటామని రేవంత్‌రెడ్డి చెప్పారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జునఖర్గేకు దామోదర్‌రెడ్డిపై అభిమానం ఉందన్నారు. రాహుల్‌గాంధీ తన సంతాపాన్ని స్వయంగా లేఖ ద్వారా రాంరెడ్డి సర్వోత్తంరెడ్డికి పంపారని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రాంచందర్‌నాయక్, ఎంపీ రఘువీర్‌రెడ్డి, సీపీఐ శాసన సభాపక్ష నేత కూనంనేని సాంబశివరావు, ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య, మాజీ మంత్రి జానారెడ్డి, మాజీ ఎంపీ హన్మంతరావు, ఎమ్మెల్యేలు మందుల సామేలు, పద్మావతి, వేముల వీరేశం, బాలునాయక్, మట్టా రాఘమయి, ఎమ్మెల్సీలు శంకర్‌నాయక్, అద్దంకి దయాకర్, నెల్లికంటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి ఖరారు

అందులో ఒక పేరును ఖరారు చేసినట్టు సమాచారం. ప్రధానంగా పోటీలో ఉన్న దీపక్‌రెడ్డి, కీర్తిరెడ్డి, మాధవీలతల్లో ఒకరి పేరును ఖరారుచేసినట్లు తెలుస్తోంది. బిహార్ సహా జూబ్లీహిల్స్ అభ్యర్థిత్వాలపై చర్చించేందుకు ప్రధాని మోదీ అధ్యక్షతన కమిటీ ఆదివారం సమావేశమైంది. ఈ భేటీకి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్ హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలకు సంబంధించి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ఇప్పటికే అధిష్టానం పెద్దలకు నివేదిక అందించారు. దీపక్‌రెడ్డి, కీర్తిరెడ్డి, మాధవీలతల పేర్లతోనే ఆ నివేదిక అందింది. కమిటీ దీపక్‌రెడ్డి వైపే మొగ్గుచూపుతున్నట్లు చెబుతున్నారు. అభ్యర్థిని సోమవారం ప్రకటించే అవకాశం ఉందని కె.లక్ష్మణ్ చెప్పారు.

## మహాఘట్‌బంధన్ సంయుక్త మేనిఫెస్టో

అడుగులు వేస్తున్నాయి. సోమవారం ఢిల్లీలో కాంగ్రెస్, ఆర్జేడీ ముఖ్య నేతల మధ్య కీలక భేటీ ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. త్వరలోనే సీట్ల పంపకాన్ని ఖరారుచేసి ఈ వారంలోనే సంయుక్త మేనిఫెస్టోను ప్రకటించాలని విపక్ష కూటమి భావిస్తోంది. నేడు జరగబోయే సమావేశం కోసం ఇప్పటికే ఆర్జేడీ అగ్రనేతలు లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వీ యాదవ్‌లు ఢిల్లీకి చేరుకున్నారు. భేటీ కోసం వచ్చానని లాలూ చెప్పగా కోర్టు కేసు కోసం వచ్చానని తేజస్వీ ఎయిర్‌పోర్ట్‌లో మీడియాతో చెప్పారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో పేలవ ప్రదర్శన నేపథ్యంలో ఈసారి కాంగ్రెస్ తక్కువ సీట్లనే కోరే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆనాడు 70 చోట్ల పోటీచేసి 17 చోట్ల మాత్రమే కాంగ్రెస్ గెల్చిన విషయం తెల్సిందే. కాంగ్రెస్ గౌరవప్రదమైన ఆమోదనీయమైన స్థానాలను సాధించవచ్చని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ అన్నారు.

## ప్రధాని మోదీకి ట్రంప్ ఆహ్వానం!

మోదీకి ఆహ్వానం పంపించారు. మరోవైపు.. ఈజిప్ట అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా అల్-సిసి సైతం మోదీని ఆహ్వానించినట్లు సమాచారం. చివరి నిమిషంలో ప్రధాని మోదీకి ఈ ఆహ్వానం అందినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే.. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. మోదీ హాజరుపై ప్రకటన వెలువడాల్సి ఉంది.

# శ్రమకు తగ్గ వేతనం లేని మున్సిపల్ కార్మికుల బతుకులు?

### రెండవ పీఆర్సీ లో కనీస వేతనం 26వేలు నిర్ణయించాలి

### జిల్లా మహాసభలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి : శ్రమకు తగ్గ వేతనం లేని మున్సిపల్ కార్మికులకు కాంట్రాక్టర్ విధానం రద్దుచేసి కనీసం వేతనం రెండవ పిఆర్సి లో 26,000 నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని దొడ్డి కొమురయ్య భవన్లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్లగొండ జిల్లా 5వ మహాసభలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న మున్సిపల్ కార్మికుల శ్రమకు తగ్గ వేతనం లేని బతుకులని వీరి శ్రమను గుర్తించలేని పాలకులు ప్రభుత్వాలు నడిపిస్తున్నారని ఆరోపించారు. ఒక కుటుంబం బతకాలంటే కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించాలని, పని భద్రత కల్పించాలని కార్మికుడు మరణిస్తే కనీస సౌకర్యాలైన ఇన్సూరెన్స్ లేదని చనిపోతే దాహన ఖర్చులకు సరిపడా ఖర్చులకు కూడా డబ్బులు ఇవ్వలేని దుస్థితి మున్సిపల్ కార్మికులది అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ధరల పెరుగుదల విపరీతంగా ఉన్నప్పటికీ వేతనాలు పెంచడంలో ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని పక్కనున్న ఆంధ్రప్రదేశ్లో మాత్రం కార్మికులకు 24,500 రూపాయలు ఇస్తుందని తెలంగాణలో మాత్రం ఎలాంటి వేతనాలు పెరుగుదల లేదని ఇప్పటికైనా ప్రభుత్వం రెండో పిఆర్సీ ప్రకటించి కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్వహించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం బట్టలు చెప్పులు తదితర సౌకర్యాలు కల్పన కోసం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈనెల 14,15 తేదీలలో రంగారెడ్డి జిల్లా తుర్కయాంజిల్ లో జరుగుతున్న యూనియన్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.మహాసభల ప్రారంభానికి ముందు యూనియన్ జెండాను తుమ్మల వీరారెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు చింతకాయల సంతోష్, శ్రీనివాస్ లక్ష్మమ్మ, పొట్ట తారమ్మ ల అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ,టౌన్ కన్వీనర్ అవుట రవీందర్, యూనియన్ జిల్లా కార్యదర్శి జక్కల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుముల వెంకన్న, గుండుమల్ల శ్రీనివాస్ పేర్ల సంజీవ, పెరిక కృష్ణ, చిక్కుల రాములు,యల్లమ్మ, పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

### అందజే చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 12( వార్త మిర్రర్ )నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఏనుగు భారతమ్మ మరణించిన వార్త తెలుసుకొని.వారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి పార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మండల నాయకుల ద్వారా పరామర్శించి.. 10,000 పది వెయిల రూపాయలు ఆర్థిక సాయం చేసినకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డిఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాసమల్ల యాదయ్య మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు సిలువేరు నర్సింహ సీనియర్ నాయకులు చెక్క నరసింహ బైకనినరేందర్ యాదవ్.మినుగు గోపాల్ చింతల లింగస్వామిఏనుగు శ్రీను ఏనుగు మోహన్ ఏనుగు లాలుబోయ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# పేదోళ్ల జోలికి వస్తే ఊరుకోం

### నిరుపేదలకు ఇండ్లు, ఇళ్ల సలాలు ఇవ్వాలి

### తాళ్లగడ్డలో పర్యటించిన జూలకంటి

### సమస్యలను దృష్టికి తెచ్చిన కాలనీ ప్రజలు



మిర్యాలగూడ , అక్టోబర్ 12:-( వార్త మిర్రర్) : పేదోళ్ల జోలికి వస్తే ఊరుకోబోమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హెచ్చరించారు. ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డ ఇందిరమ్మ కాలనీలో ఆయన పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధి వీధినా తిరుగుతూ కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందులను నేరుగా పరిశీలించారు. పలు సమస్యలను కాలనీ ప్రజలు రంగారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన తాళ్లగడ్డ ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు డ్రైనేజీ వీధి దీపాలు లేక ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారని రాత్రి వేళలో అందాకారంలో కాలం వెలదీస్తున్నారని తెలిపారు. మట్టి రోడ్లు గుంతల పడి ఉందని వర్షాలు వచ్చినప్పుడు బురదమయంగా మారి కనీసం నడిచే విధంగా లేదన్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురికి నీరు అంతా రోడ్లపై వచ్చి చేరుతుందని దీనివల్ల ప్రజల్లో తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. తాళ్లగడ్డలోని మల్లె తోట ప్రభుత్వ స్థలంను కొందరు ఆక్రమించుకొని నిరుపేదలకు అమ్మారని, అట్టి భూమి ప్రభుత్వ భూమి అని ఇప్పుడు ప్రభుత్వం అధికారులు పేదలను ఖాళీ చేయించాలని చూస్తున్నారని అది సరికాదన్నారు. పేదలకు ఇండ్లు ఇండస్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని, అలా ఇవ్వని పక్షంలో నీడ కోసం పేదలు అష్ట కష్టాలు పడి కూడబెట్టుకున్న డబ్బులతో భూమిని కొనుగోలు చేసుకుని ఇల్లు నిర్మించుకుంటే ఇప్పుడు వాటిని స్వాధీనం చేసుకుంటామని అధికారులు చెబుతున్నారన్నారు. అలా చేసి పేదలకు అన్యాయం చేస్తే ఊరుకోబోమని పేదల పక్షాన ఎర్రజెండా పోరాటాలు సాగిస్తుందన్నారు. పేదలకు అండగా ఎర్రజెండా ఉండి వారికి పట్టాలు వచ్చేంతవరకు పోరాటాలు చేస్తుందన్నారు. ఇల్లు నిర్మించుకున్న పేదలు భయపడాల్సిన అవసరం లేదని మీ వెంట ఎర్రజెండా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం, అధికారులు పేదల జోలికి వెళ్లకుండా వారికి వెంటనే పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, కెవిపిఎస్ జిల్లా నాయకులు కోడిరెక్క మల్లయ్య, ఐద్వా జిల్లా నాయకులు అరుణ, శాఖ కార్యదర్శి కరీం, సహాయ కార్యదర్శి జహంగీర్, రామారావు, వెంకటేశ్వర్లు, కోల వెంకటేశ్వర్లు, వీరేందర్, పున్నమ్మ, నాగమణి, సైదమ్మ, రాంబాబు పాల్గొన్నారు.

## ప్రతిభ పురస్కారాల దరఖాస్తులను

## ఈ నెల 15లోగా స్వీకరించడం జరుగుతుంది

### సగర విద్యార్థిని విద్యార్థులు ప్రతిభ పురస్కారాలను సద్వినియోగం చేసుకోవాలి.!

### తెలంగాణ సగర యువజన సంఘం కోశాధికారి సందపట్ల సాయి గణేష్ సాగర్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ సగర సంఘం ఆధ్వర్యంలో 2024 –2025 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సగర విద్యార్థిని, విద్యార్థులకు అందించే ప్రతిభ పురస్కారాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, తెలంగాణ యువజన సగర సంఘం కోశాధికారి సందపట్ల సాయి గణేష్ సాగర్ ఈ దరఖాస్తులను ఈనెల 15 లోపు స్వీకరించబడతాయని తెలిపారు. ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవం తేదీ 29- 10- 2025 ఉదయం 10 గంటలకు వేదిక రవీంద్ర భారతి లో ఉంటుందని తెలిపారు. ఇతర సమాచారం కోసం సగర సంఘం జిల్లాల కమిటీల ద్వారా లేదా సగర సోషల్ మీడియా వేదికగా మీరు పొందుపరచనున్న మీ ఫోన్ నెంబర్ల ద్వారా మీకు సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు



## బీసీ ల కు రిజర్వేషన్ల నిలుపుదల పై నల్ల బ్యాడ్జీ ల తో నిరసన

మిర్యాలగూడ, అక్టోబర్ 12:-( వార్త మిర్రర్) బీసీ లకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ ల ను నిలుపుదల చేయడాన్ని నిరసిస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ లో జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీ ల తో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ లు మాట్లాడుతూ బీసీ ల కు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు నిలుపదల చేయడం దుదృష్ట కరం అన్నారు..రాజ్యాంగ పరంగా బీసీ . బీసీ లకు రిజర్వేషన్లు కల్పించే వరకు జేఏసీ ఆధ్వర్యం లో ప్రత్యేక కార్యాచరణ ప్రకటించి ఉద్యమిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తిరుమలగిరి అశోక్ కోలా సైదులు ముదిరాజ్ మురళి యాదవ్ దాసరాజు జయరాజ్ నల్లగంతుల నాగభూషణం గుడిపాటి కోటయ్య నాయుడు భాస్కర్ నేతి సత్యనారాయణ ముఖ్య రంజి బాబు తోట వెంకటేశ్వర్లు మల్లో సైదాచారి ఈశ్వర చారి క్రాంతి శ్రీనివాస్ తన్నీరు పాండురంగయ్య ఓగుల సైదులు గౌడ్ పసుల కాశ యాదవ్ లక్ష్మీనారాయణ రిబ్బ రాంబాబు పానుగంటి హరి కిషన్ ఉపేందర్ వెంకటేశ్వర్లు పగిలి సైదయ్య గంగుల బిక్షం సోమలింగం తదితరులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ పై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి పార్టీలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తేవాలి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని



మిర్యాలగూడ, అక్టోబర్ 12:-( వార్త మిర్రర్) 42 శాతం బీసీ రిజర్వేషన్ పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని బృందావన్ గార్డెన్ లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ సతీమణి సుమిత్ర భాయ్ సంతాప సభలో ఆయన పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బిసి రిజర్వేషన్ అమలు చేసేందుకు ప్రయత్నం చేసిందని కానీ కేంద్రం అది అమలు కాకుండా అడ్డుకుంటుందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ చట్టబద్ధత కోసం రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును అప్పీల్ చేయబోతుందని, అది సరిపోదని అన్ని పార్టీలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. అలా చేస్తేనే 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలవుతుందన్నారు. ట్రంపు భారతదేశ పై అనేక సుంకాలు విధిస్తున్నాడని, దీనిపై ప్రధాని మోడీ మెతక వైఖరి వహించడం సరికాదన్నారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులైన సోయాబిన్, పత్తి, మాంసం, పాలు వంటి వ్యవసాయ ఉత్పత్తులను భారతదేశానికి దిగుమతి చేసేందుకు ట్రంపు ప్రయత్నిస్తున్నాడని అలా చేస్తే దేశంలో వ్యవసాయం కుంటుపడుతుందన్నారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు కారణంగా భారతదేశానికి నష్టం కలుగుతుందన్నారు. ట్రంపు విధించే సుంకాలకు వ్యతిరేకంగా పోరాటాలు, ఉద్యమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం దాన్యం కోతలు సాగుతున్నాయని అవసరమైన ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. రైతులకు మద్దతు అందించి ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల సలాలు ఇవ్వాలని కోరారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయాలన్నారు. గ్రామాల్లో సమస్యలు తీష్ట వేశాయని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం, కందాల ప్రమీల, వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఒన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రవినాయక్ వినోద్ నాయక్ శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.





## పున్నం రాజు ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, ఒట్టి కోటి శేఖర్

సంస్థాన్ సెప్టెంబర్ 12( వార్త మిర్రర్): నారాయణపురం మండల కేంద్రానికి చెందిన పున్నం నరసింహ - యాదమ్మ దంపతుల కుమారుడు పున్నం రాజు ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, వట్టి కోటి శేఖర్. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, రుద్ర భాస్కర్, పున్నం మారయ్య, రాములు, ఏపూరి రమేష్, పిఏసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, పున్నం యాదగిరి, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, రాచకొండ రమేష్, లింగస్వామి, లింగంపల్లి జంగయ్య, రాచకొండ లింగస్వామి,పున్నం కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ, ఏపీ రాష్ట్రాల మధ్య వివాదానికి కేంద్రం కుట్ర

### తెలంగాణ బిజెపి ఎంపీలు మంత్రులు రాజీనామా చేయాలి

### బీసీ బిల్లు అమలుకు జరిగే పోరాటానికి సిపిఎం మద్దతు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



మిర్యాలగూడ, అక్టోబర్ 12:-( వార్త మిర్రర్) : రెండు రాష్ట్రాల మధ్య వివాదాన్ని సృష్టించి రాజకీయంగా మోడీ ప్రభుత్వం లబ్ధి పొందాలని చూస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆరోపించారు. ఆదివారం మిర్యాలగూడ బృందావన్ గార్డెన్ లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ సతీమణి సుమిత్ర భాయ్ సంతాప సభలో ఆయన పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, ఎండి అబ్బాస్, సీనియర్ నాయకులు డీజే నర్సింగరావుతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ బనకచర్ల విషయంలో ఏపీ ప్రభుత్వానికి సహకరించాలని తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం లేఖ రాయడం పట్ల తీవ్రంగా ఖండించారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచి, బనకచర్ల నిర్మించడం వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం అడ్డుకోవాలని అన్నారు. 42 శాతం బీస రిజర్వేషన్ అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్, బిల్లు, జీఓ రద్దుకు ప్రయత్నించిందని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఉన్న ఆరుగురు బిజెపి ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఇక్కడ బీసీ అనుకూలంగానే మాట్లాడుతూనే కేంద్రంలో వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బీసీ బిల్లు %ఎ%అమలు కాకుండా కేంద్రం అడ్డుపడుతుందని దానికి నైతిక బాధ్యత వహించి ఆరుగురు మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లు అమలు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, దీనికోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో చేసే న్యాయ పోరాటానికి తమ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు. బీసీ బిల్లును అడ్డుకుంటున్న బిజెపికీ భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని క్షేత్రస్థాయిలో బిజెపి నాయకులను ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మెదక్ జిల్లాలో కూలీ మహిళా పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హనుమకొండలో నకిలీ రైతులు భూమి లేకుండా ధాన్యం అమ్ముకపోయిన ప్రభుత్వ సొమ్ము కోటి 86 లక్షలు కాజేశారని, ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని వాటిలో ఏ ఒక్క సక్రమంగా అమలు కావటం లేదని ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. లేకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పద్తుందని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల, సయ్యద్ హాసం, వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఒన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావాండ్ల పాండు, రవినాయక్, వినోద్ నాయక్ శశిధర్రెడ్డి పరుశురాములు, వరలక్ష్మి పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు సూరమోని సత్యనారాయణ సాగర్ కు అరుదైన గౌరవం

## ఢిల్లీలో మ్యూజిక్ అండ్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్స్ అవార్డు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

దేశ రాజధాని ఢిల్లీలో మ్యూజిక్ %డ% ఆర్ట్స్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం బృందం చేతుల మీదుగా జర్నలిస్టుగా పనిచేస్తున్న సూరమోని సత్యనారాయణ సాగర్ కు గౌరవ డాక్టరేట్స్ ను అందజేశారు,పలు సేవ కార్యక్రమాల తో పాటు, ప్రజా సమస్యలపై పోరాటం, జర్నలిస్టు సమస్యలపై కూడా పోరాటం చేశారని గౌరవ డాక్టరేట్ అవార్డు వరించింది, విద్యార్థి దశ నుండి ఏబీవీపీ కళాశాల అధ్యక్షుడిగా, తర్వాత యువజన సంఘాల సమితి జిల్లా నాయకుడిగా, 2008లో నెహ్రూ యువ కేంద్ర సమక్షంలో కేంద్ర ప్రభుత్వం జిల్లా ఉత్తమ యువజన సంఘం అధ్యక్షుడిగా అవార్డులను అప్పటి మంత్రి నేటి స్పీకర్ వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు, 2001 లో స్ఫూర్తి యూత్ అసోసియేషన్ స్థాపించి పలు రక్తదాన శిబిరాలు, అలాగే వార్త దినపత్రిక యాజమాన్యంతో కలిసి కంటి వ్యాధులకు సంబంధించిన ఐ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగింది, స్ఫూర్తి యూత్ సభ్యులతో ప్రతి ఒక్కరు జాతీయభావం కలిగి ఉండాలని వారి సహకారంతో ఇంకా అనేక సేవ కార్యక్రమాలు చేయడం జరిగింది 2009లో ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడుతూ జర్నలిస్టుగా 2013 లో సైతం ఢిల్లీలో తెలంగాణ ఉద్యమకారుడుగా జర్నలిస్టుగా పోరాడారు, జర్నలిస్టు సమస్యలపై నిత్యం పోరాడుతూ వారి అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధుల దృష్టికి తెచ్చి , వారి ద్వారా సమస్యలు పరిష్కరించారు, 2005లో నుండి 2009 తెలంగాణ జర్నలిస్టు యూనియన్ లో ఎలక్ట్రానిక్ మీడియా ఉమ్మడి ఇబ్రహీంపట్నం( ఇప్పటి మహేశ్వరం నియోజకవర్గం) కూడా నియోజవర్గ ఇన్చార్జిగా కొనసాగి, తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఏర్పాటు కావడంతో తెలంగాణ ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ తెలంగాణ ఆవిర్భావం అనంతరం తెలంగాణ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(%ఎ%-143) సంఘం నియోజవర్గ ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుతం అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు, గతంలో



నెహ్రూ యువ కేంద్ర ఇబ్రహీంపట్నం మహేశ్వరం ప్రాంతాలకు వాలంటరీగా పని చేశారు, అలాగే ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఇన్చార్జిగా వరంగల్ జిల్లాలో పని చేశారు, రంగారెడ్డి జిల్లా సగర (ఉప్పర) సంఘం కన్వీనర్ గా కూడా పనిచేశారు, అలాగే ప్రజా సమస్యలపై జర్నలిస్ట్ గా పని చేస్తూ టివి5 ద్వారా పలు కథనాలు ప్రసారం చేసి, అధికారుల ద్వారా సమస్య పరిష్కరించడంలో వారధిగా కొనసాగుతున్నారు, నాటి తెలంగాణ ఉద్యమ కాలంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళన కార్యక్రమాలు, జర్నలిస్టులకు ఇంట్లో స్థలాలు, కరోనా కష్టకాలంలో జర్నలిస్టులకు చేయూతనిస్తూ, తన మిత్రుల ద్వారా,వివిధ రాజకీయ పక్షాల ద్వారా జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం, నిత్యవసర వస్తువులు పంపిణీ, వైద్య సహాయం అందించడంలో కీలక పాత్ర పోషించారు, అలాగే దైనందిక కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రీయ స్వయంసేవక్ కార్యకర్తగా పలు దేవాలయాల్లో సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగింది,ఈ అవార్డు రావడం పట్ల పలువురు బీసీ నాయకులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు, తెలంగాణ సగర సంఘం నాయకులు సీనియర్ జర్నలిస్టులు, హర్షం వ్యక్తం చేశారు, శంషాబాద్ విమానాశ్రయంలో, ఇబ్రహీంపట్నం లో స్వాగతం పలికి వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు,

# కల్వకుర్తి లో బీఆర్ఎస్ నేతల భూ దోపిడీ

## కాంగ్రెస్ నేత బృంగి ఆనంద్ కుమార్ ఆగ్రహం

కల్వకుర్తి అక్టోబర్ 12 వార్త మిర్రర్ ప్రతినిధి:- బిఆర్ఎస్ నాయకుల ను హెచ్చరించిన కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఆదివారం తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ...కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 57/%ూ%/2 లో జరిగిన అక్రమ భూ రిజిస్ట్రేషన్లు, లేఅవుట్ ప్రక్రియల పై బీఆర్ఎస్ నేతలు పాల్పడ్డ అక్రమాలకు సంబంధించి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ బహిరంగంగా స్పందించారు. ఈ ప్రాంతంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మా సత్యం,మాజీ వైస్ చైర్మన్ షాహిద్ కలిసి అధికారంలో ఉన్నప్పుడు ప్రణాళికాబద్ధంగా ప్లాట్ల రిజిస్ట్రేషన్లు జరిపారని ఆరోపించారు.ఈ సర్వే నంబరులో మొత్తం 51 ప్లాట్లు ఉండగా, వాటిలో ఐదు గ్రామ పంచాయతీకి ఇవ్వాల్సిన ప్లాట్లు కూడా ప్రైవేట్ వ్యక్తుల పేర్లకు రిజిస్ట్రేషన్ అయినట్లు మా వద్ద స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి.201 ప్లాట్లకు సంబంధించి 2020 లోపల ఎల్ఆర్ఎస్ వేసి, ప్రజలకు తెలపకుండా రిజిస్ట్రేషన్ జరిపిన తీరు అన్యాయమని పేర్కొన్నారు. అధికార పార్టీ నేతలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసును మేనేజ్ చేసి, ఎలాంటి అథారైజేషన్ లేకుండా మార్కెట్ విలువ మేరకు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని ఆరోపించారు.అంతేకాక, కొంతమంది బీఆర్ఎస్ నేతలు కలిసి కోటికి పైగా విలువైన ప్రభుత్వ భూమిని విక్రయించి, ఆ సొమ్ము వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకున్నారని తెలిపారు. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని, ఎవరి ప్రమేయమైతే ఉందో వారిపై చర్యలు తీసుకోవాలన్నారు."ఒక్క ఫ్లాట్లో అయినా కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రమేయం ఉంటే, నేను రాజకీయ సన్యాసం తీసుకుంటాను.మీరు సిద్ధమైతే బహిరంగ చర్చకు రండి అంటూ బీఆర్ఎస్ నేతలకు బృంగి



ఆనంద్ సవాల్ విసిరారు.ఎడ్మా సత్యం 2018 లో వైఆర్ఆర్ కాంప్లెక్స్ నిర్మించి 2025 వరకు ఒక్క రూపాయి మున్సిపల్ టాక్స్ కూడా చెల్లించలేదని, ఆయన చెప్పే నిజాయితీ మాటలకు విలువ లేదని విమర్శించారు."ప్రజల్ని మోసం చేసిన వారిని విడిచిపెట్టేది లేదు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ చేపట్టి, బాధ్యుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది. ఈసారి మున్సిపాలిటీ పై ఎగిరేది కాంగ్రెస్ జెండానే" అన్నారు.

# ఫుట్ పాత్ లు కబ్జాలు.. ఇబ్బందుల్లో పాదాచారులు

### - మున్సిపల్ అధికారుల చర్యలు శూన్యం

కల్వకుర్తి అక్టోబర్ 12 వార్త మిర్రర్ ప్రతినిధి:-అనునిత్యం ట్రాఫిక్ రద్దీతో కనిపించే కల్వకుర్తి పట్టణంలో పాదాచారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్ పాత్ లు వ్యాపార కేంద్రాలుగా దర్శనమిస్తున్నాయి. అనేక వ్యాపార సముదాయాలకు అడ్డాగా మారి కబ్జా కోరల్లో చిక్కుకుపోయాయి. ప్రజలు నడవడానికి కూడా వీలు లేనంతగా మారిపోయాయి. అడ్డుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తుండడంతో ఫుట్ పాత్ ల మీద హెూటల్స్, వ్యాపారం చేసుకునే వారికి అడ్డు అదుపు లేకుండా పోయింది. ప్రజాసౌకర్యార్థం కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన ఫుట్ పాత్ లు వ్యాపారులకు కేంద్రంగా మారడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఫుట్ పాత్ లు కబ్జా, ఇబ్బందుల్లో పాదచారులు

కల్వకుర్తి పట్టణంలో ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ ను కబ్జాచేసి కొంతమంది వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. అసలే రద్దీగా ఉండే ఈ ప్రధాన రహదారుల్లో నడక దారిన వెళ్లే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. ఫుట్ పాతుల పై వ్యాపారా డబ్బాలు, దుకాణాలు ఉండడంతో నడకదారిన వచ్చేవారు రోడ్డు మీద నుండే నడవాల్సి వస్తుంది. రయ్యిమని దూసుకొచ్చే వాహనాల పక్కన భయపడుతూ నడక సాగుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టించుకునే వాళ్ళు లేకపోవడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. పట్టణ మున్సిపల్ అధికారుల పట్ల ఆరోపనలు సైతం వెల్లివిరుస్తున్నాయి. పార్కింగ్ స్థావరంగా ఫుట్ పాత్ లు.కొంతమంది తమ హెూటల్ ల, షాపుముందు ఉన్న ఫుట్ పాత్ ను ఆక్రమించి పార్కింగ్ స్థావరంగా ఏర్పాటు చేసుకొని వ్యాపారులు సాగిస్తున్నారు. కల్వకుర్తి లో కొన్ని హెూటల్ యాజమాన్యం ఇదే ట్రెండ్ ఫాలో అవుతున్నారు. నడిచేవారికి దారి లేకుండా చేస్తున్న వారికే అధికారులు వత్తాసు పలుకుతుండడంతో పదాచారాలుకు తిప్పలు తప్పడం లేదు.



### పార్కింగ్ లేని హెూటళ్ళ మీద అధికారుల చర్యలు శూన్యం.

ఫుట్ పాత్ కబ్జాల కారణంగా ప్రజలకి ట్రాఫిక్ తిప్పలు, చలాన్ల కష్టాలు తప్పడం లేదు. అసలే ఫుట్ పాత్ కబ్జాలు అందులో పార్కింగ్ లేని హెూటళ్ళ కారణంగా నిత్యం ట్రాఫిక్ సమస్య కొనసాగుతుంది. హెూటళ్ళకు వచ్చే వారు తమ వాహనాలను రోడ్డు మీదనే పార్కింగ్ చేయాల్సి వస్తుంది. దీంతో ట్రాఫిక్ సమస్య ఇబ్బందిగా మారుతుంది. పార్కింగ్ లేని హెూటళ్ళ మీద అధికారుల చర్యలు శూన్యంగా కనిపిస్తున్నాయి.ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోరు. కానీ వాహనదారుల మీద చలాన్లను వేస్తున్నారు.అసలే ప్రధాన రహదారి కావడంతో రోడ్డు పై వెళ్లే వాహనదారులకు చాలా ఇబ్బందిగా మారుతుంది. ఇక పాదచారుల కష్టాలు దేవుడికే తెలుసు అన్నట్టు ఉంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఇలాంటి హెూటల్లో పైన చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూద్దాం..



## ప్రజా ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం జరగదు.

### - మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్

కల్వకుర్తి అక్టోబర్12 వార్త మిర్రర్ ప్రతినిధి:-

దేశవ్యాప్తంగా బీసీలకు కుల గణన ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ సంకల్పం మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు కట్టుబడి ఉందని కోర్ట్ స్టే విధించడం దురదృష్టకరమని మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని వారి నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపితే బిజెపి, బిఆర్ఎస్, నాయకులు ఎందుకు మద్దతు తెలపడం లేదో ప్రజలకు చెప్పాలని ఆయన ప్రశ్నించారు.బీసీలపై నిజమైన ప్రేమ ఉంటే బీసీ రిజర్వేషన్ జీవో నంబర్ 9 అమలు పై బిజెపి, బి.ఆర్.ఎస్, నాయకులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు, బీసీల పై కపట ప్రేమ చూపిస్తూ ఓట్ల కోసం రాజకీయం చేయడం సరికాదని మాజీమంత్రి చిత్తరంజన్ దాస్ మండిపడ్డారు. అట్టడుగు వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని గుర్తు చేశారు.



## నారాయణపూర్ మండల త్రిబుల్ ఆర్ నిర్వాసితులు మండల సమావేశం

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 12( వార్త మిర్రర్ ):

నారాయణపూర్సర్వేలు గ్రామంలో మండల అధ్యక్షుడు పల్లె పుష్పాల రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో భూ నిర్వాసితులు మాట్లాడుతూ రైతులను కారణంగా అరెస్టు చేయడం దారుణం అన్నారు రైతులను దొంగల్లాగా తీవ్రవాదుల్లాగా పరిగణిస్తూ పోలీసులతో వేధింపులకు గురిచేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఇలాంటి చర్యలు మానుకొని భూ నిర్వాసితులు యొక్క డిమాండ్ నెరవేర్చాలి తప్ప పోలీసులతో బెదిరింపులకు పాల్పడడం సమంజసం కాదు అన్నారు ఎలక్షన్ల ముందు రైతు రాజ్యం ప్రజా ప్రభుత్వం అంటూ కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి రాగానే చెప్పిన మాటలకు పొంతన లేకుండా రైతులను నిండా ముంచారు ఆవేదన వ్యక్తం చేశారు తీర్మానాలుజూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో త్రిబుల్ ఆర్ నిర్వాసితులు మండలం నుంచి పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా నామినేషన్ వేయాలని నిర్ణయించడం జరిగిందిత్వరలో మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష ల శిబిరాన్ని ఏర్పాటు చెయ్యాలి అని నిర్ణయించడం జరిగిందిత్రిబుల్ ఆర్ భూనిర్వాసితులు భవిష్యత్తు లో చేయబోయే పోరాటాలకు అన్ని పార్టీల అన్ని పక్షాల మద్దతుతో ముందుకు పోవాలని నిర్ణయించడం జరిగింది



## మెరుగైన సహజ వైద్యమందించాలి ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ అక్టోబర్ 12:-( వార్త మిర్రర్) మెరుగైన ఆయుర్వేద వైద్య సేవలు రోగులకు అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణం ఈదులగూడ ఆంజనేయ గుడి వద్ద ఇరవేద (ఆయుర్వేద) సహజ వైద్య కేంద్రంను ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్, మాజీ కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డిలను వైద్య కేంద్రం నిర్వాహకులు సన్మానించారు. ఈ సందర్భంగా ప్రాచీన నాడీ వైద్య నిపుణులు డాక్టర్ మహమ్మద్ రఫీ విలేకరులతో మాట్లాడుతూ ఆయుర్వేదంతో ఎన్నో మొండి రోగాలకు శాశ్వత పరిష్కారం తమ కేంద్రంలో చూపబడుతుందన్నారు. తాత ముత్తాతల కాలం నుంచి తమ కుటుంబం ఆయుర్వేదం వైద్యంతో ఎన్నో మొండి రోగాలకు వైద్యం చేసి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్, ఖమ్మం, పాల్వంచ, వరంగల్, మిర్యాలగూడ, అచ్చంపేట ప్రాంతాలలో తమ కేంద్రాల ద్వారా వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ప్రతి శనివారం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అపాయింట్మెంట్ తీసుకొని వైద్య సేవలను పొందాలన్నారు. అధిక బరువు తగ్గుట, పక్షవాతం, క్యాన్సర్, గుండెపోటు, మోకాళ్ళ నొప్పులు, మధుమేహం, కిడ్నీ గాల్ బ్లాడర్ స్టోన్స్, అర్షమొలలు, బొల్లి సోరియాసిస్, మైగ్రేన్ తలనొప్పి, కీళ్లవాతం, వెన్నునొప్పి, కంటి సమస్యలు, రోగాలకు ఆయుర్వేదంతో తమ వద్ద చికిత్స అందించబడుతుందని డాక్టర్ రఫీ తెలిపారు. వివరాలకు 9392827132, 7386947132 నెంబర్లకు ఫోన్ చేసి అపాయింట్మెంట్ తీసుకొని వైద్యం సౌకర్యం పొందాలన్నారు. కార్యక్రమంలో ఫౌండర్ ఆఫ్ ఇరవేద ఎంఎన్.అర్జున్, త్రిపురారం ఆల్ఫా స్కూల్ చైర్మన్ ఎం.ఎ.సలీం, సయ్యద్ రిజ్వాన, మిర్యాలగూడ సెంటర్ నిర్వాహకులు సకినా, కృష్ణ ప్రసాద్, ఫైజాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల వెంకన్న, శేఖర్ రెడ్డి, వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ రావు ఎల్లారెడ్డి, రావుల పెంట మాజీ సర్పంచ్ మద్రి ఇలియాస్ పాల్గొన్నారు.



## రాయికల్ పద్మశాలి సంఘం లో ఎన్నికైన అల్లీపూర్ సభ్యులకు సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 12

జగిత్యాల జిల్లా రాయికల్ మండల పద్మశాలి సేవా సంఘంలో ఇటీవల జరిగిన ఎన్నికలలో ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అల్లిపూర్ గ్రామానికి చెందిన మిట్టపల్లి రాజేందర్ ని, కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన పొట్టవత్తిని నాగభూషణం ని అల్లిపూర్ గ్రామానికి చెందిన పద్మశాలి సేవా సంఘం సంయుక్త కార్యదర్శి అనుమల్ల మల్లేశం స్థానిక శివాలయం లో శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మోర విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, మిట్టపల్లి దామోదర్, నామని లక్ష్మీ నరసయ్య, బొమ్మకంటి రాజు, వేముల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆబిద్ అలీ ఖాన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉర్దూ భాష పరీక్ష పోటీలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 12 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని మదీనా మజీద్ ఆవరణలో ఆబిద్ అలీ ఖాన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉర్దూ లాంగ్వేజ్ యొక్క పరీక్షలను హఫీస్ ముహమ్మద్ సద్దాం, హఫీస్ ఇమాముద్దీన్ ,హఫీస్ మున్వర్, ఆఫీస్ అన్వర్, హ రాహుఫ్ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ మాధ్యమంలో చదువుతున్న విద్యార్థులకు ఉర్దూ భాష పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పరీక్షల్లో 75 విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయికల్ సెంట్రల్ ముస్లిం కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ సోహెల్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ షాకీర్, సెక్రెటరీ ముజాహిద్ తబ్లిక్ జమాత్ అధ్యక్షులు మొహమ్మద్ సాబీర్, మొహమ్మద్ అబ్దుల్ హాసఓ, మొహమ్మద్ జుబేర్, షఫీ, టీచర్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు....

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో నీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం రాగసుధ డాన్స్ అకాడమీ శ్రీమతి అనురాధ శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ఆనంద నర్తన గణపతి, పుష్పాంజలి, శివ స్తుతి, గణపతి కౌతం, మహాగణపతిమ్, జావళి, తిల్లాన, శ్రీమన్నారాయణ , దుర్గాదేవి, అలరిపు, భో శంభో, మహాలక్ష్మి కౌతం, సరస్వతి స్తుతి, మూషిక వాహన, మొదలైన అంశాలను సహస్ర, అద్వైత, శాన్విక, హంసిక, ఆర్య, నక్షత్ర, ప్రీతీ, రాగ, సౌజన్య, అనన్య , భాగ్య, శాన్వి, స్వాతి, మనస్విని మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అభివృద్ధి నిరంతర ప్రక్రియ

## ఎంఎల్ఏ సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 12జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ లక్ష్మి గార్డెన్స్ లో రాయికల్ పట్టణ%శీ%, మండలానికి చెందిన 35 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 8 లక్షల 50వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక సేవా చేస్తూ రాజకీయాల్లోకి రావడం తో ప్రజలతో నాయకులతో మంచి అనుబంధం ఉంది. రాజకీయాల్లోకి సేవ చేయాలని ఉద్దేశం తో రావడం జరిగింది. ప్రజలకు సేవతోనే నాయకులకు సమాజంలో గుర్తింపు..తెలంగాణ రాష్ట్రంలో ఉన్నది ఇందిరమ్మ రాజ్యం. తెలంగాణ రాష్ట్రములో ప్రజలకు రేషన్ కార్డులు, ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ,ఉచిత బస్సు,రుణ మాఫీ, రైతు భరోసా, ఇందిరా శక్తి పథకం ,ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారికి దక్కుతుంది. ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య శ్రీ లో గుండె శస్త్ర చికిత్సలు చేయటం జరుగుతుంది. రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మరియు ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ హాస్పిటల్ సంఖ్య ను పెంచింది. అందరి సహకారం తో రాయికల్ అభివృద్ధి చేస్తా. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు ఎమ్మెల్యే. నన్ను గెలిపించిన ప్రజలకు అభివృద్ధి చేసి,సంక్షేమ ఫలాలు అందజేసి వారి రుణం తీర్చుకుంట అన్నారు ఎమ్మెల్యే...ఈ



కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ ఏఎంసీ ఛైర్మెన్ గన్నె రాజిరెడ్డి, రవీందర్ రావు, కోల శ్రీనివాస్, అచ్యుత రావు, తాజా మాజీ కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, ఎంపిటిసి లు, పట్టణ మండల నాయకులు, యూత్ నాయకులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల అలైబలై బంధుమిత్రుల కలయిక అద్భుతం: గంగాపురం కిషన్ రెడ్డి,ఈటల రాజేందర్





సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 12....సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫల్మండి నామాలగుండు బిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ సికింద్రాబాద్ ముదిరాజుల సంక్షేమ సంఘ%శీ% సంజీవ్ ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, సతీష్ రాజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. మహిళల ఆటపాటలు. బతుకమ్మ కోలాటాలు బోనాల జాతర తలపించే విధంగా అలై బలై కార్యక్రమం అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్రమంత్రి జీ.గంగాపురం కిషన్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి, ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ముదిరాజులకు పూర్తిగా అండగా ఉంటామని. వారికి అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తామని. అందరూ ఐక్యమత్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. అన్నదమ్ముల సోదర భావంతో గ్రామాల్లో మంచి వాతావరణంలో ముదిరాజులు సాహసపెతమైన జీవితం గడిపారని వారు వెనుకబడిన తరగతులు అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారని కిషన్ రెడ్డి ఈటల రాజేందర్ అన్నారు. వారికి దక్కవలసిన చట్టసభల , స్థానిక సంస్థల రాజకీయ గౌరవం తప్పకుండా దక్కే విధంగా మేము అండగా ఉంటామని అన్నారు. ధన బలం జనబలం గుండె ధైర్యంతో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు గుండాగోని, భరత్ గౌడ్ చొప్పరి శంకర్ ముదిరాజ్, నాగేష్ ముదిరాజ్ కంటాస్ట్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, సుఖ గణేష్, కనకట్ల హరి, ఆకారం రమేష్, మేకల కీర్తి హర్ష కిరణ్, నీలం శ్రీనివాస్, విజయ ముదిరాజ్, గణేష్ ముదిరాజ్, చిరంజీవి రాజు, అశోక్ ముదిరాజ్, వడ్డీ శ్రీనివాస్, మేకల లక్ష్మణ్ లల్లు ముదిరాజ్, పిట్ల నాగేష్, హనుమంతు ముదిరాజ్, హరిదాస్ పిట్ల, రాజేష్ ముదిరాజ్, నేతాజీ, నరేష్ ముదిరాజ్ అన్న, కుమారస్వామి, సురేష్ ముదిరాజ్, కనకయ్య ముదిరాజ్, బిక్ష ముదిరాజ్, మధు ముదిరాజ్, ప్రవళిక,మాజీ కార్పొరేటర్ మేకల సుజాత, కాంతమ్మ, సుజాత, లావణ్య, ఇందిరా, వెంకటేష్, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రముఖ కళాకారులు రామలింగం ఆటపాటలతో అలంకరించారు.

# సమాచార హక్కు చట్టం-2005 పై అవగాహన అవసరం

## సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాట్రాత్ రాజు నాయక్

దేవరకొండ అక్టోబర్ 12 వార్త మిర్రర్ ::దేవరకొండ పట్టణంలో ఐబీ బంగ్లా లో ఆదివారం నాడు సమాచార హక్కు చట్టం-2005 అక్టోబర్ 12 నాడు 2005అమలుపరచి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాట్రాత్ రాజు నాయక్ మాట్లాడుతూసమాచార హక్కు చట్టం2005 గురించి అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సమాచార హక్కు చట్టం2005 ఒక బ్రహ్మాయుద్ధం పారదర్శకత జవాబు దారిగా సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమాచార హక్కు చట్టం అవగాహన పెంపొందించుకోవలసిన అవసరం ఉందని వారు తెలిపారు. ఈ సమావేశంలో సమాచార హక్కు ప్రచార్ సమితి ప్రధాన కార్యదర్శి నరేష్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కార్యదర్శి వెంకటేశ్వర్లు నల్గొండ జిల్లా కార్యదర్శి కొండంపల్లి రమేష్ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఇస్లావత్ రమేష్ నాయక్ చింతపల్లి మండల అధ్యక్షుడు సురేష్ పీఏ పల్లి మండల అధ్యక్షులు కస్నా నాయక్ గోవింద్ రమేష్ తదితరులు పాల్గొన్నారు






## ఉద్యమ స్ఫూర్తి అవార్డు అందుకున్న బోదనపు నటరాజ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 12

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన బోదనపు నటరాజ్ కు బిట్ బిట్ డాన్స్ అకాడమీ, దేవా కళా బృందం కరీంనగర్ వారు కళాభారతిలో అంగరంగ వైభవంగం నిర్వహించిన విజయదశమి 2025 పురస్కారాల కార్యక్రమంలో కరీంనగర్ స్థానిక శాసనసభ సభ్యులు గంగుల కమలాకర్ చేతుల మీదుగా" ఉద్యమ స్ఫూర్తి" అవార్డును అందజేశారు. ఎన్నోవేదికల పైన తెలంగాణ ధూంధాం కార్యక్రమాలలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగమైనందుకు ఈ అవార్డును అందించినట్లు డాన్స్ అకాడమీ వారు తెలిపారు. ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని ఆకాంక్షించారు.



## కొత్ర జంక్షన్‌లో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

### గుంతల పై కాంక్రీట్ వేసి మరమ్మత్తులు

కల్వకుర్తి అక్టోబర్ 12 వార్త మిర్రర్ ప్రతినిధి:-నాగర్ కర్నూల్ జిల్లా లోని వెల్దండ మండల పరిధిలో ఉన్న కొత్ర జంక్షన్ వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, ప్రజల రక్షణను దృష్టిలో ఉంచుకొని రోడ్డు మరమ్మత్తులు చేపట్టబడ్డాయి. జిల్లా ఎస్పీ సూచనల మేరకు ఆదివారం వెల్దండ సిఐ,ఎస్సై ఆదేశాలతో, సంబంధిత అధికారుల సమన్వయంతో జంక్షన్ వద్ద ఉన్న ప్రమాదకరమైన గుంతల పై కాంక్రీటు వేయించి రోడ్డును సర్దుబాటు చేశారు. ఇటీవలి కాలంలో ఈ జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాలు అధికారుల దృష్టికి వెళ్లడంతో, సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. స్థానిక ప్రజలు ఈ చర్యను ప్రశంసిస్తూ, రహదారి సురక్షితంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన కార్తీక్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన రాజేంద్రనగర్ నియోజకవర్గము బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తో పాటు నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయ కులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## గజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా అభిషేక్ గౌడ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 12 ......ఉస్మానియా యూనివర్సిటీ నుండి మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన అభిషేక్ గౌడ్, విద్యార్థి రాజకీయాల నుండి ఉద్యోగి సంఘ రాజకీయాల దిశగా ప్రగతి సాధించి, గజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (జిఎల్ ఎటి ), యొక్క రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న అన్ని సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను లెక్చరర్స్ సమాజ హక్కుల సాధనకు, సంక్షేమ కార్యక్రమాల బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తానని ఆయన తెలిపారు. లెక్చరర్స్ ఐక్యతతోనే సంఘం బలోపేతం అవుతుందని, సేవా సంబంధిత విద్యా సంబంధిత సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగలమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రతినిధులు మరియు సీనియర్ లెక్చరర్లు పాల్గొని, కొత్తగా ఎన్నికైన రాష్ట్ర ఉపాధ్యక్షుడు అభిషేక్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలుపుతూ తమ పూర్తి మద్దతు ప్రకటించారు.

## ఐదు సంవత్సరాల దాటిన ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలి

### ::: చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన శ్రీనివాస్ గౌడ్



మాదాపూర్ వార్త మిర్రర్: ప్రతి ఒక్క తల్లి తండ్రి ఐదు సంవత్సరాలు దాటిన చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని బీఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో నీ మాదాపూర్ డివిజన్ పరిధిలో ఆదిత్య నగర్,మాదాపూర్, సాయి నగర్, తదితర ప్రాంత్రలలో కాలనీ బస్తీ దవాఖాన లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కల టీకా కార్యక్రమానికి బీ ఆర్ ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పోలియో కేసులు నమోదు అవుతున్న సందర్భంగా ఐదు ఏళ్ల లోపు పిల్లలకు టీకాలు వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. పల్స్ పోలియో చుక్కలు ఐదు సంవత్సరాల వయసు ఉన్న ప్రతి చిన్నారికి వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల వారి బంగారు భవితకు బాటలు వేసినవరం అవుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నీలేష్ , బిక్షపతి ముదిరాజ్, మొహమ్మద్ , ఇమ్రాన్ , షేక్ ఇమ్రాన్, అరవింద్ షేక్ సలీం , గౌస్, రావుఫ్ తదితరులు పాల్గొన్నారు.




## బాల నటరత్న అవార్డు అందుకున్న బోదనపు అద్విత్ సాయి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 12 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన బోదనపు అద్విత్ సాయికి బిట్ బిట్ డాన్స్ అకాడమీ, దేవా కళా బృందం కరీంనగర్ వారు కళాభారతిలో అంగరంగ వైభవంగం నిర్వహించిన విజయదశమి 2025 పురస్కారాల కార్యక్రమంలో కరీంనగర్ స్థానిక శాసనసభ సభ్యులు గంగుల కమలాకర్ చేతుల మీదుగా"బాల నటరత్న" అవార్డును అందజేశారు. అద్విత్ సాయి వేదికల పైన డాన్స్ చేస్తూ,నాటికలలో నటించి, యూట్యూబ్లో హమ్ భారతీయ్ హై(మేమంతా భారతీయులం) కులమత బేధాలు లేకుండా అందరం జెండా పండుగ జరుపుకుంటాం అనే సందేశాత్మక చిత్రంలో,కన్న తల్లిదండ్రుల గొప్పతనాన్ని తెలియజేసే అమ్మానాన్నల దీవెనలు అనే పాటలో, విదేశాలలో పడుతున్న బాధలను తెలియచెప్పే కానరాని దేశములున్న నీకన్న పేగునే తల్లి అనే పాటలో, తెలంగాణ బోనాల సందర్భంగా విడుదలైన శరణాలమ్మ శరణాలే అనే పాటలో, భార్యాభర్తల మధ్య సంబంధాన్ని తెలియజేసే పొద్దువోయి పొదల కిందనే అనే జానపద పాటలో నటించాడు. వీటిని పరిశీలించిన బిట్ బిట్ డాన్స్ అకాడమీ, దేవా కళా బృందం వారు అద్విత్ సాయికి ఈ అవార్డును అందజేశారు. భవిష్యత్తులో మరెన్నో సందేశాత్మక చిత్రాలలో నటించి మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల విజయలక్ష్మి, లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 12 ( వార్త మిర్రర్): నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఏపూరి నరసింహ- పార్వతమ్మ దంపతుల కుమార్తె పూజ( సహస్ర)-సాయి దంపతుల వివాహము శ్రీ వెంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్ హాల్లో వారి వివాహ వేడుకలు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి & ఒట్టి కోటి శేఖర్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, రుద్ర భాస్కర్, మాజీ ఎంపీటీసీ ఏపూరి బాలరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, ఏపూరి రమేష్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, కొండ నవీన్ గౌడ్, ఉప్పల యాదయ్య, లింగంపల్లి జంగయ్య, రాచకొండ రమేష్, కొలుకుల పెల్లి యాదగిరి, రాస మల్ల రమేష్, సంపత్, శివ, అరుణ్, భూపేష్, ఈసం శివకుమార్, బత్తు ల యాదగిరి, మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్, హెూప్ ఫౌండేషన్ సేవలు అద్భుతంగా స్టేట్ బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్..మర్రి భాస్కర్...

### పల్స్ పోలియో వాలంటరీలకు భోజనాలు అందచేత...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి ఆరోగ్య కేంద్ర పరిధిలో వాలంటీర్లుగా పనిచేస్తున్న 700 వాలంటరీలకు లయన్ క్లబ్ ఆఫ్ హెూప్, హెూప్ ఫౌండేషన్ ఉదయం టిఫిన్స్ తో పాటు మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మర్రి భాస్కర్ , హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తో కలిసి భోజనాలను అందచేశారు. హెూప్ ఫౌండేషన్ ద్వారా వాలంటీర్లకు భోజన సదుపాయాలు కల్పించడం పట్ల కొండ విజయ్ కుమార్ ని అభినందించారు. శేరిలింగంపల్లి పరిధిలో 133 కేంద్రాలకు భోజనాలను అందించడం పట్ల వైద్య అధికారులు ప్రత్యేక ధన్యవాదాలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు బర్క మల్లేష్ యాదవ్, మారం ప్రసాద్, సింఘదాసరి రాజశేఖర్, వడ్ల విష్ణు మూర్తి, పీటర్ తదితరులు పాల్గొన్నారు.